ప్రకాశం జిల్లా తేది:*03.09.2025*

సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్ధులకు అవగాహన కల్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండండి – మీ విలువైన ధనాన్ని కాపాడుకోండి

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్.దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ గారు ఒంగోలు సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కాలేజీ లో విద్యార్ధులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజురోజుకూ సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి, ఈ మోసాల వలలో బడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువుకున్నవారు, చదవని వారు ఇద్దరూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారని, అందుకే కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని వారందరికీ ఈ విషయం తెలియజేయాలని విద్యార్థులను కోరారు.

ప్రధానంగా గుర్తుంచుకోవలసిన మోసాలు:ఫేక్ *SMS*లు, *OTP* మోసాలు, బ్యాంక్/వాట్సప్ ఫేక్ కాల్స్ & లింకులు, నకిలీ లోన్ యాప్‌లు,మీ *KYC* పెండింగ్ పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్ (పోలీస్, సీబీఐ పేరుతో డబ్బులు వసూలు),కొరియర్ మోసాలు,హనీ ట్రాప్ & లాటరీ స్కామ్‌లు, డెబిట్/క్రెడిట్ కార్డు మోసాలు,తక్కువ పెట్టుబడి – ఎక్కువ లాభం అని మోసపరచడం, వీడియో కాల్‌ల ద్వారా బ్లాక్‌మెయిలింగ్ మరియు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మొదటగా ఎవరు కూడా వారి డబ్బులను ఊరకనే ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలని, అత్యాశలకు పోకూడదని, ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేసి వారికి అవగాహన కలిగించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సి.ఐ సూర్యనారాయణ గారు సూచించారు. ఒకవేళ సైబర్ క్రైమ్

లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది.






